# పది బాటిల్స్ అక్రమ మద్యం స్వాధీనం



**సింగరాయకొండ, మార్చి 2,ప్రభాతవార్త**
జరుగుమల్లి మండలం, జరుగుమల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న కౌశల్ కిషోర్ అనే వ్యక్తిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎం. శివకుమార్ తెలిపారు. అతని వద్దనున్న పది బాటిల్స్ మద్యమును స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఈ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా అక్రమంగా గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే కఠినుల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

**మద్దిపాడు, మార్చి 2, ప్రభాతవార్త**
మండల పరిధిలో ద్విచక్ర వాహనంను ఇసుజు వాహనం ఢీకొన్న ఘటనలో తాటి పుష్పావతి శనివారం రాత్రి మృతి చెందింది. మద్దిపాడు పోలీసుల కథనం ప్రకారం శనివారం మధ్యాహ్నం బాపట్ల జిల్లా అద్దంకి చెందిన తాటి అజయ్ కుమార్ అను వ్యక్తి తన తల్లి అయిన తాటి పుష్పావతితో కలిసి ద్విచక్ర వాహనంపై ఒంగోలు నుంచి అద్దంకి వెళ్తుండగా ఏడుగుండ్లపాడులోని మార్కెట్ యార్డు వద్ద వెనుక నుంచి యూసుజు వాహనం బలంగా ఢీకొన్న ఘటనలో తల్లి కుమారులు ఇద్దరు గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి తాటి పుష్పావతి మృతి చెందిందగా, పోస్టుమార్టం అనంతరం మృతదేహంను బంధువులకు అప్పగించారు. మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రావెల్ టిప్పర్ పట్టివేత

**మద్దిపాడు, మార్చి 2, ప్రభాతవార్త**
ఒంగోలు మండలం ఎర్రజర్ల నుండి అక్రమంగా గ్రావెల్ సీతారాంపురం తరలిస్తుండగా మద్దిపాడు పోలీసులు టిప్పరును అదుపులో తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేకుండా గ్రానైట్ తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మద్దిపాడు ఏఎస్సై రమేష్ కృష్ణ తెలిపారు. ప్రభుత్వం అనుమతులు లేకుండా గ్రావెల్ ఇసుకతలరిస్తే గనుల శాఖ అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

**- వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై మాధవరావు**

**హనుమంతరావు, మార్చి 2, ప్రభాతవార్త**
వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపినా, లైసెన్సులు లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై మాధవరావు హెచ్చరించారు. కంభం, కనిగిరి రహదారిలో వాహనాలను సోమవారం ఎస్సై తనిఖీ చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని పరిశీలించారు.మద్యం తాగి అతి వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.

## వైకాపా ప్రభుత్వం అందజేసిన శుద్ధనీటి యంత్రం పనిచేయడం లేదు

**- పట్టించుకునే వారు లేరా అని విద్యార్ధుల తల్లిదండ్రుల ఆవేదన**

**యర్రగొండపాలెం,మార్చి 2,ప్రభాతవార్త**
మండంలోని పలుప్రభుత్వ పాఠశాలలో నీళ్లశుద్ధిచేయు యంత్రం నిరూపయోగంగా ఉన్నాయి. విద్యార్దుల ఆరోగ్య దృష్ట్యా శుద్ధికరణ తాగునీరు అందించాలనే ఉద్దేశంతో గత వైకాపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలలో నీరు శుద్ధి చేయు యంత్రాలను తీసుకొని వచ్చారు.కానీ అమర్చిన రెండు మూడు నెలలకే కొన్ని పాఠశాలల్లో నీళ్ల శుద్ధిచేయు యంత్రాలు పాడైపోయి ఉన్నాయి.పాడైపోయిన యంత్రాల వైపు చూసే దిక్కులేరని విద్యార్దుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.యర్రగొండపాలెం పట్టణంలోని బ్రహ్మంగారి గుడి వద్ద ఉన్న పాఠశాలలో చాలకాలంగా పనిచేయడం లేదని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే గ్రామంలోని ఆర్వోప్లాంట్ నుంచి నీటిని తెచ్చి దాహార్తి తీరుస్తున్నారు.ఇప్పటికైనా జిల్లాలోని విద్యాశాఖ ఉన్నతాదికారులు స్పందించి ఈ యంత్రాలను బాగు చేయించి చిన్న పిల్లల ఆరోగ్యం కాపాడాలని యర్రగొండపాలెం మండలంలోని పలుప్రాంత పాఠశాలలోని విద్యార్దుల తల్లిదండ్రులు,అధికారులను వేడుకుంటున్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**సంతనూతలపాడు, మార్చి 2, ప్రభాతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం నాడు సంతనూతలపాడు మండలం చిలకపాడు గ్రామానికి చెందిన పెట్లూరి శేషమ్మ కుటుంబానికి రూ.80వేల రూపాయలు విలువ చేసే సీఎం రిలీఫ్ చెక్కును సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల నాయకులు దావులూరి అనిల్ కుమార్, పి.మురళి, వి.యల్లమంద తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో ముగ్గురు బాధితులకు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ రూ.85వేల రూపాయలు విలువ చేసే సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సంతనూలపాడు మండలం పేర్నమిట్టకు చెందిన ఎన్.అనురాధ కు రూ.40వేలు, ఎం.హర్షవర్ధన్‌కు రూ.25వేలు, బక్క కుమార్‌రాజాకు రూ.20వేలు ను ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఈ సందర్భగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పంపిణీ చేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న పలువురు అధికారులు, నాయకులు



**టంగుటూరు, మార్చి 2, ప్రభాతవార్త**
కురుగుండ్ల సిల్వాన్ రాజు ఐడీఓ ఐఆర్ఎస్ వారి కుమారుదు వివాహానికి ప్రముఖులు ప్రజాప్రతినిధులు, అధికారులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర నుండి జిల్లాల నుండి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. వధూవరుల ను సువర్ణ రాజు ప్రణీత రాజు రాష్ట్రాల నుంచి వచ్చిన అధికారులు, ప్రముఖులు ఆశీర్వదించారు. జమ్మలపాలెం సర్పంచ్ ఆశీర్వదించారు.

# డాక్టర్ కుమారి ఎల్ రమ్య ఎంబీబీఎస్ అభినందనలు



**టంగుటూరు, మార్చి 2, ప్రభాతవార్త**
తూర్పు నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్వి సుధారాణి, ఎల్ రమేష్ కుమార్తె గీతం మెడికల్ కాలేజీ విశాఖపట్నం కాలేజీలో ఎంబీబీఎస్ హౌస్ సర్జన్ పూర్తి చేసి పట్టా పొందిన సందర్భంగా డాక్టర్ ఎల్.రమ్యకి వారి కుటుంబ సభ్యులకు తూర్పునాయుడుపాలెం ఉన్నత పాఠశాల సిబ్బంది పి.సురేష్, బి.శ్రీనివాస్ జ్యోతి, మాధురి, ఈశ్వరమ్మ, ఉమాదేవి, శారదాదేవి, నిర్మలాదేవి, విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**- మహిళలు, చిన్నారుల రక్షణ వారి భద్రతే ప్రధాన ధ్యేయంగా కార్యక్రమాలు**



**పెద్దారవీడు, మార్చి 2, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 వారోత్సవాల సందర్భంగా దేవరాజు గట్టు కూడలి వద్దగల పోలీస్ స్టేషన్ నందు ఆదివారం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలతో ఎస్సై అనీల్ కుమార్ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం పెద్దారవీడులోని కస్తూరిబా బాలికల పాఠశాలలో ఎస్సై అనీల్ కుమార్ యోగా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఇందులో భాగంగా ఓపెన్ హౌస్‌ను సందర్శించిన మహిళలకు, కిట్స్ కళాశాల విద్యార్థినీలకు, పోలీస్ అధికారులకు పోలీస్ స్టేషన్‌లో జరుగు విధులు, మహిళ సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసుల పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు. మహిళా చట్టాలు, పోక్సో చట్టం, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాల గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని, స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడడం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు జరగడానికి అవకాశం ఉందని, అనాథరైసడ్ యాప్స్ మరియు మొబైల్స్‌లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన బాలికలందరూ మంచిగా చదువుకొని సమాజానికి, దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడాలన్నారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. చైల్డ్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్‌లైన్ 181, పోలీస్ హెల్ప్‌లైన్ 100, 112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, పోలీస్ కంట్రోల్ రూమ్ 9121102266 నంబర్లను తెలియజేశారు.



# వ్యాయామం వలన మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు

**- ఎస్సై కోటేశ్వరరావు**




**రాచర్ల, మార్చి 2, ప్రభాతవార్త**
ప్రతి రోజూ వ్యాయామం చేయడం వలన మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం లో భాగంగా ఆదివారం ఆయన రాచర్ల ఫారం సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలకు వ్యాయామంపై అవగాహన కల్పించారు. ఉమెన్స్ సెలబ్రేషన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మండలంలోని పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినీలకు రక్షణ, భద్రత, స్వేచ్ఛ, తదితర అంశాలను పొందేందుదుకు ఏమి చేయాలనే విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినీలు అన్ని రంగాలలో రాణించాలని ముఖ్యంగా ధైర్య సాహసాలతో ఎంతటి కష్టాన్నైనా చేధించవచ్చునని నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయించాలని పోలీసులు మీకు అందుబాటులోనే ఉంటారని పోలీస్ స్టేషన్‌లో మహిళా డెస్క్ దృష్టికి తీసుకెళ్ళాలని అన్నారు. నేటి సమాజంలో ప్రతి విద్యార్థినీ తనను తాను కాపాడుకుంటూ ఇతరులను కాపాడే వారిగా ఉండాలన్నారు. ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారని విద్యార్థినులు వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యా, క్రీడలు, వ్యాయామం, యోగావంటి విషయాల్లో చురుకుగా, ఉత్సాహంగా పాల్గొనాలని వాటి వలన మంచి జ్ఞానం, దేహదారుఢ్యం, ఆరోగ్యం లభిస్తాయని అన్నారు. కాబట్టి విద్యార్థినీలు తమ హక్కుల సాధనకు, రక్షణ, స్వేచ్ఛ, భద్రతకు తమవంతు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి మేరీ కుమారి, ఉపాధ్యా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురాంతకం క్షేత్ర ఉభయ దేవాలయాల హుండీ ఆదాయం రూ.12,82,579 లు

**త్రిపురాంతకం, మార్చి 2, ప్రభాతవార్త**
త్రిపురాంతకం క్షేత్రంలోని శ్రీమత్ బాలత్రిపుర సుందరీదేవీ, శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి 41రోజుల హుండీ ఆదాయాన్ని ఆదివారం లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఉభయ దేవాలయాల హుండీల ఆదాయము రూ.12,82,579లు లెక్కింపులో ఆదాయంగా వచ్చినట్లు దేవస్థానం వారు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి రజనీ కుమారి, ఫెస్టివల్ చీఫ్ అధికారి డి అనీల్ కుమార్, దేవస్థానం పాలకమండలి ఐవి సుబ్బారావు, ఆలయ సిబ్బందిల ఆధ్వర్యంలో స్వచ్ఛంధ సేవకులతో లెక్కింపు కార్యక్రమం జరిగింది. శ్రీ పార్వతీ సమేత స్వామి వారి హుండీ ఆదాయం రూ.7,88,736లు కాగా శ్రీమత్ బాల త్రిపుర సుందరీ దేవీ అమ్మవారి హుండీ ఆదాయం 4,59,781లు రాగా భక్తులు అన్నదానానికి విరాళంగా ఇచ్చినది రూ.34,064లు వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీల ఆదాయం 41రోజుల ఆదాయం అని దేవస్థానం ఈఓ రజినీ కుమారి వెల్లడించారు.

# మిర్చి పంటకు గిట్టుబాటు ధర రూ.20 వేలు ఇవ్వాలి

**- జిల్లా కార్యదర్శి వీరారెడ్డి**



**త్రిపురాంతకం, మార్చి 2 ,ప్రభాతవార్త**
మిర్చి పంటకు గిట్టుబాటు ధర క్వింటాకు రూ.20వేలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి డిమాండ్ చేశారు. త్రిపురాంతకం మండలంలోని మిర్చి పంటను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ బృందం పరిశీలించింది. ఈ పరిశీలన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించఆరు. పొలాల్లో ఉన్న రైతులతో మాట్లాడారు. రైతులు వారితో మాట్లాడుతూ ఈ సంవత్సరం మిర్చి పంట అధిక దిగుబడిఇవ్వలేదన్నారు.పంటఅంతా పురుగు ఆశించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయామన్నారు. ములిగే నక్కపై తాటికాయ పడ్డట్టు గత సంవత్సరం కంటే తక్కువ ఉండటంతో మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయామని తమ గోడును వెళ్ళబుచ్చారు. ఈ సందర్భంగా వీరారెడ్డి వారికి తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేందుకే ఈ పరిశీలన కార్యక్రమం అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర వచ్చే వరకు రైతుల పక్షానా రైతు సంఘం ఉద్యమిస్తుందని హామీ ఇచ్చారు. పండించిన పంటను ప్రభుత్వం మధ్యవర్తులు లేకుండా ప్రత్యక్షంగా కొనాలని అన్నారు. క్వింటాకు రూ.20వేలు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, మార్చి 2, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం చిలకపాడు గ్రామంలో సంతనూతలపాడు ఎంఆర్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తొరటి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ మాదిగ అమర వీరుల త్యాగాన్ని వృధా కాకుండా యావత్ మాదిగ జాతి గుర్తుంచుకోవాలని తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సేవలను పలువురు కొనియాడారు. సమాజంలో ని అసమానతలపై, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు పాలపర్తి శ్రీను మాదిగ, అట్లూరి అశోక్ కుమార్ మాదిగ, అట్లూరి బిక్షాలు మాదిగ, బుడంగుంట నాగేశ్వరరావు మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాలపర్తి రవికుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రామతీర్థంలో గంగమ్మ పొంగళ్ళు





**చీమకుర్తి, మార్చి 2, ప్రభాతవార**
ప్రముఖ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శ్రీ సూర్య గ్రానైట్ ఆధ్వర్యంలో ఆదివారం గంగమ్మ తల్లికి పొంగళ్ళు సమర్పించారు. సూర్య గ్రానైట్ అధినేతలు అయిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి హాజరై అమ్మవారికి పూజలు చేశారు. మోక్ష రామలింగేశ్వర స్వామి దేవస్థానం కు వెళ్లి అభిషేకాలు చేశారు. మేనేజర్ శ్రీనివాసరావు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, జడ్పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి చంద్ర, గోగినేని వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్పీ దామోదర్



**కొనకనమిట్ల, మార్చి 2, ప్రభాతవార్త**
పొదిలి నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదివారం ప్రారంభించారు. వేదమంత్రాల మధ్య కొబ్బరికాయ కొట్టి,లాంచనంగా ప్రారంభించారు. 1940 సంవత్సరం బ్రిటీష్ కాలం నాటి పోలీసు స్టేషన్ భవనాన్ని సుందరంగా ఆహ్లాదకరంగా పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన గతంలో పని చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, ప్రస్తుత విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై వి.వేమనలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రారంభోత్సవంలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఎస్సైలు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ సమస్యల కోసం వచ్చే వారు ఈ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ఉపయోగించుకోవాలని, పోలీసు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ అభివృద్ధికి సహకరించిన దాతలందరికి అభినందనలు తెలిపారు. ఫిర్యాదు దారులకు అందుబాటులో ఉండేందుకు ఇక్కడ సర్కిల్ కార్యాలయాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## దోర్నాల మండలానికి చెందిన పలువురికి వైకాపాలో అధ్యక్ష పదవులు








**పెద్దదోర్నాల, మార్చి 2, ప్రభాతవార్త**
వైకాపాఅధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో యర్రగొండపాలెం నియోజకవర్గ వైకాపా అనుబంధ విభాగాల అధ్యక్షులుగా పెద్దదోర్నాల మండలానికి చెందిన పలువురు నాయకులకు చోటు దక్కింది. గ్రీవెన్ సెల్ అధ్యక్షుడిగా రామచంద్ర కోట గ్రామానికి చెందిన వెన్న వెంకటేశ్వరరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షునిగా ఒంటేరు నాగేశ్వరరావు, వైఎస్సార్‌టీసీ అధ్యక్షులుగా షేక్షావలిలకు స్థానం దక్కింది. యర్రగొండపాలెం నియోజకవర్గ వైకాపా అనుబంధ సంఘాల అధ్యక్షులుగా నియమితులైన అందరికి పెద్దదోర్నాల మడల వైకాపా కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి అభినందనలు తెలిపారు. అలాగే అధ్యక్షులుగా నియమితులైన వెన్న వెంకటరెడ్డి, ఒంటేరు నాగేశ్వరరావు, షేక్షావలిలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మా సేవలను గుర్తించి పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంటు సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు తమకు ప్రాధాన్యత ఇవ్వటం కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి అంకిత సేవలు అందిస్తామని తెలిపారు.

## ప్రధానోపాధ్యాయుడు ఎస్వీ నారాయణరెడ్డి సేవలు మరువలేనివి

**- ఎంఈఓ మస్తాన్ నాయక్**



**పెద్దదోర్నాల, మార్చి 2, ప్రభాతవార్త**
విద్యార్థుల విద్యోన్నతికి ప్రధానోపాధ్యాయలు ఎస్వి నారాయణరెడ్డి చేసిన సేవలు మరువలేనివని, మారుమూల ప్రాంత ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థుల ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా గుర్తుండిపోతారని పెద్దదోర్నాల మండల విద్యాశాఖాధికారి బి.మస్తాన్ నాయక్ తెలిపారు. పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ సంద్భంగా ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఎస్వీ నారాయణరెడ్డిదంపతులను ఘనంగా సన్మానించారు. పెద్దదోర్నాల మండలంలోని పలు పాఠశాలతో పాటు పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సుదీర్ఘకాలం పని చేశారు. విధి నిర్వహణలో ఎస్వీ నారాయణరెడ్డి అంకిత సేవలు విద్యార్థినీ, విద్యార్థులతో పాటు ఈ ప్రాంత ప్రజలతో మమేకమై ఇక్కడ వారి అందరిలో ఒకరిగా గుర్తిండి పోయారని, ఉద్యోగ నిర్వహణలో చేసిన మంచి పనులే ఆ ఉద్యోగిని అత్యున్నత గుర్తింపులోకి తీసుకొస్తాయని గుర్తు చేశారు. ప్రధానోపాధ్యాయునిగా పదవి విరమణ చేసిన సన్మాన గ్రహీత ఎస్వీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఆదరించాలని, మరిచిన మర్చిపోలేని ప్రాంతమని ఆనంద బాష్పాల మధ్య సహచర ఉపాధ్యాయులకు, ప్రజలకు,విద్యార్థినీ, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులుగా భాగా ఉపాధ్యాయులతో సత్ప్రవర్తనతో మెలిగి క్రమశిక్షణతో చదువుకొని తమ ఉజ్వల భవిష్యత్తులో తీర్చిదిద్దుకోవాలని ఆశీర్వదించారు. ఈ సన్మాన సభలో మార్కాపురం ఎంఈఓ బి.రాందాసు నాయక్ ,ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు అనసూయ దేవి, ఉపాధ్యాయులు విజయమానిక్యం, వి.నాగమూర్తి, రామానాయక్, మొద్దు నాగేశ్వరరావు, బట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మంజురు, వైకాపా నాయకులు ఒంటేరు నాగేశ్వరరావు, పుర ప్రముఖులు, పెద్దదోర్నాల మండలం ప్రజలు పాల్గొన్నారు.



## దొనకొండ పారిశ్రామిక కారిడార్‌కి

## బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అన్యాయం

**- సిపియం నాయకులు తాండవ రంగారావు**




**దొనకొండ,మార్చి 2,ప్రభాతవార్త**

దొనకొండ పారిశ్రామిక కేంద్రానికి రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అన్యాయమని సిపిఎం జిల్లా నాయకులు తాండవ రంగారావు అన్నారు. ఈరోజు దొనకొండ బస్టాండ్ సెంటర్లో చిరుపల్లి అంజయ్య అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు పరిచేందుకు రాష్ట్ర బడ్జెట్లో దొనకొండ పారిశ్రామిక కేంద్రానికి, వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించక పోవడంతో వెనుకబడిన ప్రాంతాన్ని నిరక్ష్య్ల చేయటమే అవుతుందని ఆయన ఆరోపించారు. 2014లో తెలుగుదేశం,2019లో వైసీపీ పార్టీలు అధికారంలోకి వచ్చి దొనకొండని పారిశ్రామిక ప్రాంతంగా మార్చడం ద్వారా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని చెప్పడం మాటలకే పరిమితం అవుతున్నారు తప్ప ఏ ఒక్కరు కూడా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం లేదని అని అన్నారు. రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా దొనకొండ ప్రాంతం వెనుకబడి ఉందని ఇక్కడ చదువుకున్న యువతీ యువకులు కార్మికులకు ఉపాధి దొరకక నిత్యం వలసలతో మగ్గిపోతున్నారు అని తెలిపారు. పారిశ్రామిక కేంద్రానికి నిధులు ఇస్తారని,ప్రభుత్వమే పరిశ్రమలు స్థాపిస్తారని , మౌళిక సదుపాయాలు కల్పిస్తారని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిలింది అని తెలిపారు. గత ఎన్నికలలో వెలుగొండ ప్రాజెక్టు, దొనకొండ పారిశ్రామిక కేంద్రం అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు నిధులు కేటాయించకుండా ఎలా అభివృద్ధి చేస్తారని ఈ ప్రాంతం ఎట్లా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. సిపిఎం పార్టీ పారిశ్రామిక కేంద్రం కోసం ఆందోళన పోరాటాలు చేస్తుందని ప్రజలంతా పార్టీలకు అతీతంగా ఈ ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయొచ్చని ఈ బడ్జెట్ లో 2000 కోట్లు కేటాయించి ,పూర్తి చేసి మొదటి టన్నెల్ నుంచి సాగునీరు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లా అంతా సాగునీరు, తాగునీరు ప్రజలకు ఉపయోగముంటుందని అటువంటి ప్రాజెక్టు కి కూడా 359 కోట్లే ఇవ్వటం అన్యాయమని ఇలా అయితే ఇంకా పది సంవత్సరాలు అయినా వెలుగొండ ప్రాజెక్టు నీరు ప్రజలకు అందనదని అన్నారు. మాయ మాటలతో తెలుగుదేశం, వైసిపి పార్టీలు ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వెనుకుబడిన ప్రకాశం జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి వెలిగొండ ప్రాజెక్టుని, దొనకొండ పారిశ్రామిక కారిడార్ ని పూర్తి చేయడమే లక్ష్యంగా సిపిఎం పోరాడుతుందని ఆయన తెలిపారు. సిపిఎం కార్యకర్తలు వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని, దొనకొండ పారిశ్రామిక కేంద్రానికి బడ్జెట్లో నిధులు ఇవ్వకపోవడం అన్యాయమని, దొనకొండ మండలం అభివృద్ధి చేయాలని , రైతులకు వెలుగొండ నుంచి సాగునీరు తాగునీరు ఇవ్వాలని, ప్రజలందరికీ ఉపాధి కల్పించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో సిపిఎం శాఖ కార్యదర్శులు కర్ణ హనుమయ్య, కుందుర్తి చిన్న నరసింహులు, కార్యకర్తలు ఎర్రగుంట్ల ప్రభాకర్,కర్ణ కృష్ణ, మాలపోలు అంజిబాబు, ఐలూరి రమణయ్య, నరసింహులు, ఐలూరు అల్లూరయ్య, వెంకటయ్య, బాలకోటయ్య, ఇప్పర్ల వెంకటేశ్వర్లు, ఎర్రగుంట్ల నాతన్, కోలా కిరణ్ కుమార్, వైజాగ్, వెంకటేశ్వర్లు, కర్ణ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి నియోజకవర్గంలో 6 కోట్ల 84 లక్షలతో బీటీ రోడ్డు

**- మంత్రి గొట్టిపాటి రవికుమార్**





**బల్లికురవ, మార్చి 2, ప్రభాతవార్త**

నిన్న మొన్నటి వరకు నరకానికి నకళ్ళుగా మారిన గ్రామీణ ప్రాంత రహదారులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో నూతన రూపు సంతరించుకోనున్నాయి. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణం కొరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 6 కోట్ల 84 లక్షల రూపాయలు మంజూరైనట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దీనిలో భాగంగా గోవాద రోడ్డుకు రూ.1.20 కోట్లు, వైదన టూ చెన్నుపల్లి రోడ్డుకు రూ.3కోట్లు, సజ్జాపురంకు రూ.1.20 కోట్లు, మేదరమెట్ల టూ తమ్మవరం రోడ్డుకు రూ.1.44 కోట్లు మంజూరయ్యాయని కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్ల ఏర్పాటుకు కట్టుబడి ఉందని తెలిపారు. అంతే కాకుండా ఇప్పటి వరకు రూపు రేఖలు లేకుండా పూర్తిగా శిథిలావస్థకు చేరిన బల్లికురవ - సంతమాగులూరు రహదారిలో కొప్పరం నుండి సంతమాగులూరు వరకు సర్వాంగసుందరంగా తారు రోడ్డు నిర్మాణం పూర్తయింది. గోతులమయంతో ఆర్టీసీ సర్వీసులన కూడా రద్దు చేసుకునే స్థాయి నుండి రహదారులు నూతన రూపం సంతరించుకోవడంతో పల్లె ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

## ప్రమాదకర రీతిలో గ్రానైట్ వ్యర్థాల రవాణా



**బల్లికురవ, మార్చి 2, ప్రభాతవార్త**

ప్రమాదకర రీతిలో గ్రానైట్ ఫ్యాక్టరీల నిర్వాహకులు గ్రానైట్ వ్యర్థాలను తరలిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఆటోలు కూడా సరిగా నడపని డ్రైవర్లతో లారీలు, ట్రాక్టర్లను నడిపిస్తూ నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తున్నారు. వేమవరం నాలుగు రోడ్ల కూడలిలో వందకు పైగా గ్రానైట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీటిలో స్లాబులు కోసిన తర్వాత వచ్చే వ్యర్థాలను ఈ విధంగా ట్రాక్టర్ ట్రాలీలలో తరలిస్తూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఇలా తరలించే క్రమంలో ట్రాక్టర్ పై నుండి వ్యర్థాలు దొర్లిన సందర్భాలు కోకొల్లలు. అంతా తెలిసిన అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి కూడా చూడరు. రాత్రి వేళ అయితే వెలుగు చూడని ప్రమాదాలు ఎన్నో. ఈ రహదారిలో మల్లాయపాలెం, కొడాయపాలెం, చెన్నుపల్లి, కొప్పెరపాలెం, వేమవరం, మురికిపూడి, తాతపూడి, గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. పలు సందర్భాల్లో ప్రమాదాలను కూడా ఎదుర్కొంటున్నారు. ఈ విధమైన నిర్లక్ష్యపు రవాణాను అడ్డుకోవాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పెద్దదోర్నాల మండలంలో భగవద్గీత ప్రచారం



**పెద్దదోర్నాల, మార్చి 2, ప్రభాతవార్త**

త్రైత సిద్ధాంతం- ప్రభోద సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక దొనకొండ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దదోర్నాల మండలంలోని తిమ్మాపురం, హసానా బాద్, జమ్మిదోర్నాల, పెద్దబొమ్మమలా పురం గ్రామాల్లో ఇంటింటా పరిచయ కార్యక్రమం,భగవద్గీత ప్రచారం నిర్వహించారు. పండుగల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం, ప్రభోత సేవా సమితి ఇందు జ్ఞానవేదనిక దొనకొండ కమిటీ అధ్యక్షులు టి.ఏడుకొండలు, సభ్యులు చెన్నకేశవులు, బాల రంగయ్య, ఆదిలక్ష్మీ, సుబ్బులు, సరస్వతి, సుబ్బమ్మ, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ టివి మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణకిశోర్‌రెడ్డి



**కంభం రూరల్, మార్చి 2, ప్రభాతవార్త**

కంభం పట్టణంలో బిగ్ టివి డిజిఆర్ సూపర్ స్పెషాలిటీ మెగా మెడికల్ క్యాంపును గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తుముల కృష్ణకిషోర్ రెడ్డి మాట్లాడుతూ బిగ్ టివి ఆధ్వర్యంలో డిజిఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించడం అభినందనీయమని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో 100మెడికల్ క్యాంప్‌లు జిల్లాలో 5మెడికల్ క్యాంపులు ఒకేసారి నిర్వహించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ బిగ్ టివి నిర్వాహకులను అభినందించారు. రానున్న రోజుల్లో బిగ్ టీవీ ఇదే విధంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడంతోపాటు మీడియా రంగంలో బిగ్ టివి అగ్రస్థానంలో ఉండాలని కోరుకుంటున్నట్లు కృష్ణకిశోర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు బిపి, షుగర్, ఈసీజి, పల్స్ పరీక్షలు ఉచితంగా చేయడంతోపాటు అన్నిరకాల నొప్పులు, గుండె జబ్బులు, పక్షవాతం వివిధ ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు ఉచితంగా చేసి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అద్దంకి నియోజకవర్గంలో 6.84 కోట్లతో బిటి రోడ్లు - మంత్రి గొట్టిపాటి

**అద్దంకి , మార్చి 2, ప్రభాతవార్త**



అద్దంకి నియోజకవర్గ గ్రామాలలో బిటి రోడ్ల నిర్మాణం కొరకు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం క్రింద 6కోట్ల 84లక్షల రూపాయలు మంజురైనట్లు విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దీనిలో భాగంగా గోవాద రోడ్డుకు రూ.1.20కోట్లు, వైదన టూ చెన్నుపల్లి రోడ్డుకు 3కోట్లు, సజ్జాపురంకు 1.20కోట్లు, మేదరమెట్ల టూ తమ్మవరం రోడ్డుకు రూ.1.44కోట్లు మంజూరయ్యాయని కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్ల ఏర్పాటుకు కట్టుబడి వుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఐ క్యాంప్




**అద్దంకి , మార్చి 2, ప్రభాతవార్త**

అద్దంకి పట్టణ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యామిని కంటి ఆస్పటల్ డాక్టర్ ప్రతిపాటి శ్రీనివాసులు ఒంగోలు వారి సౌజన్యంతో అద్దంకి పట్టణంలోని కాకాని పాలెం మండపం వద్ద ఆదివారం ఉదయం 9.30గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు ఐ క్యాంపు నిర్వహించారు. మొత్తం 145మంది ఒపి రాగ, 40మందిని చికిత్సకు అవసరం లేని వారందరకీ డ్రాప్స్, టాబ్లెట్స్ పలు సూచనలతో ఉచితంగా వారికి అందజేశారు. యామిని ఐ హాస్పటల్ క్యాంపు మేనేజర్ పి. నరసింహారావు మాట్లాడుతూ ఆపరేషన్‌కు అయ్యే ఖర్చులో సగం మాత్రమే ఫీజు తీసుకోవడం జరుగుతుందని, పరిశుభ్రమైన వాతావరణంలో పేషెంట్‌కు ఎలాంటి అసౌకర్యం లేకుండా కొద్ది సమయంలోనే అసరమైన చికిత్స జరిపి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని నరసింహారావు అన్నారు. ఎక్కడైనా మా యొక్క ఐ క్యాంపు కావాలని అనుకుంటే ఏర్పాటు చేస్తామని, అందుకు 9848373513 నంబరును సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలిక్ అసిస్టెంట్ ఆర్ సుజాత, కె.నీలిమ, క్యాంపు హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ క్యాంపు నందు స్థానికులతో పాటు ప్రక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాహితీ మిత్ర మండలి సమావేశం



**అద్దంకి , మార్చి 2, ప్రభాతవార్త**

పట్టణంలోని బంగ్లారోడ్డులోని చిన్ని శాంతయ్య, పిచ్చమ్మగార్ల సేవా సదన్‌లో సాహితీ మిత్రమండలి ఆధ్వర్యంలో సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా గుంటూరు పట్టణ నివాసి, రిటైర్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసర్ 350కథలు, 5నవలలు, రాసిన మరియు 2 టివి ఎపిసోడ్స్ చేసిన, ప్రముఖ కవి పెనుమాక నాగేశ్వరరావు విచ్చేసినారు. వీరి రచనలను, పాలపర్తి జ్యోతిష్మతి , కుందుర్తి స్వరాజ్య పద్మజ, చక్కగా విశ్లేషించారు. అనంతరం సాహితీ మిత్రమండలి వారు సాహితీ రత్న బిరుదు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పెనుమాక నాగేశ్వరరావు మాట్లాడుతూ మధ్యతరగతి జీవనం చిత్రణం నుండి వెలుగు రేఖలే అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యు.దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, లేవి ప్రసాదు, ఆర్‌వి రాఘవరావు, చందలూరి నారాయణ, పిసిహెచ్ కోటయ్య, యల్ సాంబశివరావు, చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ సుధాకరరావు, ఎల్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వేమారెడ్డి అన్నదాన సత్ర కార్యవర్గం సమావేశం



**అద్దంకి , మార్చి 2, ప్రభాతవార్త**

సింగరకొండలోని వేమారెడ్డి సేవా సమితి, అన్నదాన సత్ర కార్యవర్గ సమావేశం శ్యామల చలమారెడ్డి అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో సత్ర భవన అభివృద్ధిపై సమీక్షించారు. రూములను అధునీకరించి, ఎసి సౌకర్యం కల్పించాలని, తదితర అభివృద్ధి పనులపై చర్చించి, తీర్మానం చేశారు. గత ఏడాది జమా ఖర్చులను, కమిటీకి వివరించారు. ఈ ఏడాది తిరునాళ్ళకు సంబంధించి సత్రంలో నిర్వహించదలిచిన అన్నదానం, తదితర విషయాలను కూడ ఈ సమావేశంలో చర్చించారు. గత ఏడాది కంటె ఈ ఏడాది తిరునాళ్ళకు అన్నదాన కార్యక్రమంతోపాటు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని, తీర్మానించారు. ఈ సమావేశంలో బివి కృష్ణారెడ్డి,మల్లికార్జునరెడ్డి,కోట వెంకటేశ్వరరెడ్డి,సోము పరమేశ్వరరెడ్డి, మేడగం ప్రభాకరరెడ్డితోపాటు అన్నదాన సేవా కమిటీ, కార్యవర్గ సభ్యులు, పలు గ్రామాల వారు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదే మృతి



**అద్దంకి , మార్చి 2, ప్రభాతవార్త**

మండలంలోని మణికేశ్వర గ్రామంలో పసుపులేటి వెంకటేశ్వర్లుకు చెందిన పాడి గేదే విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. గ్రామంలోని శివాలయం సమీపంలో పోలేరమ్మ గుడి ప్రక్కన వున్న ట్రాన్స్‌ఫార్మర్ యర్త్‌వైర్ పగిలి, మృతిచెందినట్లు అనుమానిస్తున్నారు. మృతి చెందిన గేదే విలువ 1లక్ష రూపాయలు వుంటుందని అంచనా.

## కూటమి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు

**- సీపీఎం నాయకులు సోమయ్య**




**పెద్దదోర్నాల, మార్చి 2, ప్రభాతవార్త**

వెనుకబడిన ప్రకాశం కడప నెల్లూరు జిల్లాల వరప్రసాదిని వెలుగొండ ప్రాజెక్టుపై పాలకులు నిర్లక్ష్యం చూపుతున్నారని, రాష్ట్ర బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కేటాయిస్తారులే అని భావిస్తే రూ.309 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని, నిర్వాసితుల నష్టపరిహారమే ఇవ్వటానికి సరిపోదని, ఎప్పుడు ఎన్నాళ్లకు వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తారని సీపీఎం మార్కాపురం డివిజన్ నాయకులు దగ్గుపాటి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసే యోచనతో పాలకులు లేరని స్పష్టమవుతుందని, ఇలానే కొనసాగితే రాబోయే కాలంలో రైతులను ఏకం చేసి విజయవాడలో మహాధర్నా చేస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దుగ్గేముపూడి తిరుపతిరెడ్డి,ఏసేపు, దావీదు, సుంకన్న, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## వితంతు పెన్షన్‌కు అర్హత ఉన్నా ప్రభుత్వం మంజూరు చేయలేదు





**రాచర్ల, మార్చి 2, ప్రభాతవార్త**

వితంతు పెన్షన్ పొందే అర్హత ఉన్నా ప్రభుత్వం తనకు మంజూరు చేయలేదని ఓ అభాగ్యురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త చనిపోయి ఏడాది దాటిందని పెన్షన్‌కొరకు అధికారులకు దరఖాస్తులు చేసుకున్న స్పందించి తనకు పెన్షన్ మంజూరు చేయలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. మండలంలోని అనుములవీడు ఎస్సీ కాలనీకి చెందిన బొడ్డు మేరమ్మ అను మహిళ గత 2023 డిసెంబర్‌లో తన భర్తను కోల్పోయింది. అప్పటి నుండి వితంతు పెన్షన్ కొరకు అనేక పర్యాయాలు సచివాలయంలో అర్జీలు సమర్పించుకుంది. అయినా అధికారులు ఆమె అర్జీలను బుట్టదాఖలు చేశారు తప్పా ఆమెకు పెన్షన్ మంజూరు చేసే విషయంలో శ్రద్ధ చూపించలేదు. తన భర్త బతికి ఉండగా ఆయనకు వృద్ధాప్య పెన్షన్ వచ్చేదని ఆయన మరణానంతరం తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను కాళ్ళవేళ్ళ బడి వేడుకున్నా వారు కనికరించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసిది అన్ని హంగులు ఉండి ఎలాంటి అర్హత లేకపోయినా ఎంతోమంది ప్రభుత్వ పెన్షన్ పొందుతారని భర్త చనిపోయి వితంతువుగా జీవిస్తున్నా తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసే విషయంలో అధికారులు తనపై కనికరం చూపకపోవడం బాధగా ఉందని ఆమె తన అసహనాన్ని, ఆవేదనను, దీన స్థితిని వ్యక్తం చేశారు. తనకు నలుగురుకుమారులు ఉన్నారని అందరూ వివాహం చేసుకుని ఎవరి జీవితాలు వారు జీవిస్తున్నారని కుమారులందరూ కూలి పనులు చేసుకుని జీవించే వారేనని వారి నుండి తనకు ఎలాంటి సహకారం కానీ, ఆదరణ కానీ లభించలేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితిల్లో ప్రభుత్వం తనలాంటి పేదరాలికి అండగా ఉండి ఆదుకుంటుందని ఆశించానని కానీ ప్రభుత్వం కూడా తనలాంటి పేదరాలిపట్ల కనికరం చూపలేదని అన్నారు. కొడుకుల నుండి ఆదరణల లేక భర్త దూరమై అనారోగ్యంతో కూలి పనులు చేసుకుని జీవంచలేక ఇబ్బందులు పడుతున్నానని ప్రభుత్వం తనపై కనికరం చూపి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఆమె కోరారు. కుటుంబాల్లో అన్ని హంగులు, ఆర్భాటాలు ఉన్న వారు పెన్షన్‌కు అర్హులు కాకపోయినా (పెన్షన్లు పొందేందుకు అర్హులు కాదు అని అధికారులకు తెలిసినా) అలాంటి వారందరికీ ప్రభుత్వం పెన్షన్లు అందజేస్తుందని అర్హత ఉన్నా తనకు మాత్రం పెన్షన్ మంజూరు చేయలేదని తన దీనస్థితిని ఆమె వ్యక్తం చేసింది. నాకు ఎలాంటి ఆధారం లేదని, పెన్షన్ పొందే అర్హత తనకు ఉందని, అధికారులు తన దీనస్థితిని గుర్తించి తనకు పెన్షన్‌మంజూరు చేయించాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు.

### ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి వివరణ

ఈ విషయంపై రాచర్ల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డిని వివరణ కోరగా కొత్త పెన్షన్లు మంజురు ప్రక్రియ ఇంకా మొదలు కాలేదని త్వరలో మొదలవుతుందని ఆ కార్యక్రమం మొదలైన వెంటనే వితంతువు మేరమ్మకు పెన్షన్ మంజూరు చేస్తామని అన్నారు. ప్రస్తుతం మండలంలో మేరమ్మలాంటి వారు మరికొందరు ఉన్నారని వారికి కూడా పెన్షన్లు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం నుండి ఇంకా కొత్త పెన్షన్లకు అనుమతులు రాలేదని త్వరలో వస్తాయని వచ్చిన వెంటనే ముందుగా వీరిని పరిగణలోకి తీసుకుంటామని ఆయన తెలిపారు.

## తేజస్సు... ఆరోగ్య యశస్సు

**- యోగా మనిషికి ఆరోగ్యప్రదాయిని - ఎస్సై వి.మహేష్**



**పెద్దదోర్నాల, మార్చి 2, ప్రభాతవార్త**

వృత్తి ఏదైనా.. ప్రవృత్తి ఏమైనా దైనందిన జీవితంలోమానవుడు యంత్రంతో పోటీ పడుతున్నాడు. ఆరేళ్ల పిల్లవాడి నుంచి అరవై ఏళ్ల వృద్ధుడి వరకు ప్రతి ఒక్కరి నోట వినిపించే మాట ఒత్తిడి. దీన్ని అదుపు చేయలేక పలువురు వ్యాధులను కొనితెచ్చుకుంటున్నారు. ఈ ఒత్తిళ్లను తగ్గించేందుకు ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పెద్దదోర్నాల ఎస్సై వి.మహేష్‌తో తనతో పాటు తన సిబ్బది ఆరోగ్యాన్ని మెరుగుపరుచుటకు చొరువ తీసుకున్నారు. పెద్దదోర్నాల పోలీసు స్టేషన్ ఆవరణలో ఆదివారం యోగాసనాలు నిర్వహించారు. పోలీసులు అనునిత్యం నిరంతరం నిఘాతో విధులు నిర్వహిస్తూనే ఉంటారు. ఈ క్రమంలో వారికి మెరుగైన ఫిట్నెస్ కూడా అవసరమే. ఫిట్నెస్‌ను మరింత మెరుగుపరుచుటకు ఎస్సై వి.మహేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పోలీసు స్టేషన్ ఆవరణలో యోగా కార్యక్రమం సిబ్బందితో ఆదివారం ఉదయం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై వి.మహేష్ మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా శరీరానికి ఉద్రిక్తలు ఒత్తిళ్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. బరువును నియంత్రించేందుకు సాధనము యోగ. రక్తనాళాలు శుద్ధి అయి నాడులు చైతన్యంగా పనిచేస్తాయి. చురుకుదనం ఏర్పడుతుందని అదే క్రమంలో ఫిట్నెస్ ఏర్పడి మనిషిని ఉత్సాహపరుస్తుందని తెలిపారు. ఇదిలా ఉంటే యోగ సాధనతో ఏకాగ్రత పెరుగుతుంది. అనుకున్న లక్ష్యాలను సాధించుటకు మనిషిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మనిషిని మేలుకొలుపుకు దోహదపడుతుంది. ఎస్సై వి.మహేష్ విధి నిర్వహణలో అంకిత సేవలందిస్తూ పోలీసు స్టేషన్‌ను ఆధునీకరించటంలో అధికారుల ప్రజల మన్ననలు పొందారు. రోడ్ల పక్కన, ప్రధాన కూడలిలలో మందుబాబుల ఆణిచివేశారు. పేకాట రాయుళ్లకు, అతివేగంతో రోడ్లపై మోటారు సైకిళ్లతో చెక్కర్లు కొట్టే జులాయిలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి సింహస్వప్నంగా ఉన్నారు. దోర్నాలపట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేసినఎస్సైగా దోర్నాల ప్రజలు చెప్పుకుంటున్నారు.



## త్రాగునీటి సమస్యకు చెక్...

**- జలజీవన్ మిషన్ కింద ప్రత్యేక నిధులు - తాగునీటికి రూ.36.55 కోట్లు మంజూరు**

**- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**మార్టూరు, మార్చి 2, ప్రభాతవార్త**

పర్చూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. జలజీవన్ మిషన్ పథకం కింద పర్చూరు నియోజకవర్గంలోని 81 పనులకు గాను రూ.36.55 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాలలో రక్షిత తాగునీటి సరఫరా, ఆర్వో ప్లాంట్ల నిర్మాణం, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ నిర్మాణం, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ నిర్మాణం, ఇంటింటికి కుళాయిల ఏర్పాటు తదితర పనులకు ఈ నిధులతో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. సీఎం చంద్రబాబు సహకారంతో కోట్లాది రూపాయల నిధులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో గ్రామాలలో దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. చిన్నగంజాం మండలానికి 27 వర్కులు 8.19 కోట్లు, మార్టూరు మండలానికి నాలుగు వర్కులు 2.30 కోట్లు, ఇంకొల్లు మండలానికి 15 వర్కులకు 4.21 కోట్లు, కారంచేడు మండలానికి 16 వర్కులకు గాను 9.68 కోట్లు, పర్చూరు మండలానికి 13 వర్కులకు గాను 7.34 కోట్లు, యద్దనపూడి మండలానికి 6 వర్కులకు గాను 4.84 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో తాగునీటి ప్రాజెక్టులు అస్తవ్యస్తంగా మారాయన్నారు. ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తులకు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.14లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచినా పేదలకు మంచినీళ్లిచ్చే ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్లు కూడా విడుదల చేయలేదన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జలజీవన్ మిషన్ జీవం లేకుండా చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ లక్ష్యాలు అధిగమించి ప్రజలకు సురక్షిత నీరు అందించనున్నట్లు తెలిపారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని గ్రామాలలో ప్రత్యేక ప్రణాళిక ద్వారా మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు.

## ప్రభుత్వ వాగును ఆక్రమించి.. యధేచ్ఛగా సాగు..!

**- పట్టించుకోని అధికారులు**



**అర్ధవీడు, మార్చి 2, ప్రభాతవార్త**

అర్ధవీడు మండలంలోని పాపినేనిపల్లి రెవెన్యూ పరిధిలో గల పాపినేనిపల్లె నుండి అంక భూపాలెం వెళ్ళు ప్రధాన రహదారి వద్ద రైస్ మిల్లుకు దగ్గరలో ప్రభుత్వ కాలువను ఆక్రమించి యధేచ్ఛగా సాగు చేస్తున్నారు. ఆ ప్రభుత్వ కాలువ భూమిని ఆక్రమించి ఏకంగా వరి సాగు చేసి కోతలు కూడా జరిపారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ప్రభుత్వ కాలవ భూమిని యధేచ్ఛగా అక్రమ దారులు సాగు చేస్తున్నప్పటికి వీరి వెనకాల రెవెన్యూ అధికారులతో పాటు కొందరి నాయకుల ప్రమేయం ఉన్నట్లు సమాచారం. ఈ ప్రభుత్వ కాలువ భూమి రోడ్డుకు ఆనుకుని ఉండటంతో ఆ భూములకు మంచి విలువ ఉంది. ఏకంగా ప్రభుత్వ భూమి అయినటువంటి కాలువలోనే వరి సాగు చేస్తున్నప్పటికి మండల రెవెన్యూ అధికారులు మాత్రం పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఆక్రమణకు గురైన ప్రభుత్వ కాలువను ఆక్రమదారుల నుంచి ప్రభుత్వ కాలువ భూమిని కాపాడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**యర్రగొండపాలెం రూరల్, మార్చి 2, ప్రభాతవార్త**





యర్రగొండపాలెం మండలం వెంకటాద్రి పాలెం పంచాయితీలోని అంకమ్మ చెంచుగూడెంలో ముస్లీం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరామ్ హాస్పిటల్ వారిచే గిరిజనుల కోసం ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ముస్లీం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ వైద్య శిబిరంలో భాగంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో పేదలకు, గిరిజనులకు వైద్యసేవలు అందించేందుకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. వెంకటాద్రి పాలెం సర్పంచ్ శ్రీశైలపతి నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని ఇలాంటి మారుమూల అటవీ ప్రాంతంలో ఉచిత వైద్య సేవలు అందించడం చాలా సంతోషకరమని కొనియాడారు. రాష్ట్ర ఎస్టీ కార్పోరేషన్ డైరెక్టర్ చెవుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ మా గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలు అందించడం కోసం ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేయడం గిరిజనులకు ఎంతో సహకారంగా ఉంటుందని అన్నారు. దీర్ఘకాలిక సీజనల్ వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహనను కల్పించారు. అనంతరం వైద్యులు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరంలో పలు వ్యాధులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బిపి, షుగర్, ఈసీజి, కిడ్నీ, లివర్ పరీక్షలు నిర్వహించారు. వైద్య నిపుణుల పర్యవేక్షణలో గిరిజన గూడెంలోని 200మందికి వైద్యశిబిరంలో వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ విజయ్ బాబు, వెంకట చెన్నయ్య, నక్కా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు

### - వేడుకలకు హాజరైన ఎంపీ

**చీరాల టౌన్, మార్చి 2, ప్రభాతవార్త**



బాపట్ల పార్లమెంటు సభ్యులు, ప్యానెల్ స్పీకర్ తేనేటి కృష్ణప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం సల్మాన్ సెంటర్‌లోని ఊటుకూరు వెంకట సుబ్బమ్మ వెల్ఫేర్ సొసైటీ పాండురంగ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ ప్రెసిడెంట్ వీబీవీ సత్యనారాయణ వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ నిర్వహించగా కార్యక్రమానికి ఎంపీ కృష్ణ ప్రసాద్, బాపట్ల అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్‌లు హాజయ్యారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో ఆయన కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం వృద్దులకు దుప్పట్లు, చీరలు, లుంగీలు పంపిణీ చేశారు. అదే విధంగా పట్టంలోని కోటయ్య అనాధ వృద్ధాశ్రమంలో కూడా ఆయన కేక్ కటింగ్ చేసి పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను, కృష్ణకాంత్, అచ్యుత శ్రీనివాసరావు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధశరణాలయంలో ఎంపీ కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు

**చీరాల టౌన్, మార్చి 2, ప్రభాతవార్త**



బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు చీరాల నియోజకవర్గంలోని కోటయ్య వృద్ధ శరణాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కృష్ణ ప్రసాద్ ఎన్నో రాజకీయ పదవులు అధిరోహించాలని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు అన్నారు. గ్రామంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సమక్షంలో ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర స్కూల్ యాజమాన్యం గవిని మణికుమార్, కొమ్మనబోయిన రమణ, గవిని మేకల వెంకటేశ్వర్లు, గవిని షాలేంరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల సమయంలో మానసిక ప్రశాంతత ఎంతో అవసరం

**పామూరు, మార్చి 2, ప్రభాతవార్త**



పామూరులోని స్థానిక శ్రీ చైతన్య స్కూల్ నందు పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షలలో మేలుకువలను, మోటివేషన్‌ని బోధిస్తున్న స్థానిక పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ గుత్తి రమణయ్య. పరీక్ష సమయంలో విద్యార్థులకు మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని, చదివిన సబ్జెక్టును గుర్తు పెట్టుకోవడానికి మెడిటేషన్ చాలా ముఖ్యమని అందులో మెలుకువలు తెలుసుకోవాలని చెప్పారు. పరీక్ష సమయంలో విద్యార్థులు మితహార భోజనం తీసుకోవాలని, పండ్లు, మజ్జిగ,మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జిలాని భాష, డీన్ కిషోర్, పదో తరగతి ఇన్‌ఛార్జీ గుత్తి మహిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరాధనలో పాల్గొన్న మధుర గాయకులు ఏఆర్ స్టీవెన్సన్

**టంగుటూరు, మార్చి 2, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన టంగుటూరులోని నీలై పరిశుద్ధ ఆరాధనకు ముఖ్య అతిధిగా విజయవాడ నుండి ఏఆర్ స్టీవెన్సన్ మధుర గాయకులు ఇచ్చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ సుదర్శన్ బాబు మాట్లాడుతూ స్టీవెన్సన్ అన్న పాస్టర్ సుదర్శన్ బాబు దేవుని మహిమార్థంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. స్టీవెన్సన్ మాట్లాడుతూ దేవుని ప్రేమను బట్టి మా ఆత్మీయ జీవితం కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. వ్యాఖ్యోపదేశం వచ్చిన విశ్వాసులకు తెలియజేశారు. అనంతరం గౌరవంగా ఆయన సన్మానించుకుని ప్రార్ధనతో ముగించారు. ఈ కార్యమ్రంలో చుట్టుపక్కల గ్రామాల నుండి విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని చక్కని సందేశం విన్నావని ఆనందంతో తమ వీళ్ళకి సంతోషంగా వెళ్లారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థినీల సమస్యలను తెలుసుకున్న మంత్రి స్వామి

**టంగుటూరు, మార్చి 2, ప్రభాతవార్త**





టంగుటూరు మండలంలోని తూర్పునాయుడు పాలెం గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదివారం విద్యార్థినీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సమస్యలను తెలుసుకొని పరిష్కారం మార్గం చేసేందుకు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థినీల సమస్యలను తెలుసుకున్నారు.

## శ్రీపోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

### - అమ్మవారికి బంగారు ముక్కుపుడక సమర్పించిన భక్తులు

**ముండ్లమూరు, మార్చి 2, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండల కేంద్రమైన ముండ్లమూరులోని శ్రీ పోలేరమ్మ తల్లికి ఆదివారం భక్తులు నైవేద్యాలు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. ముండ్లమూరు గ్రామానికి చెందిన దొద్దాల మూర్తియ్య, రమణి కుమారుడు దొద్దాల బ్రహ్మ వెంకట సాయి కుమార్, నవ్య దంపతులు శ్రీ పోలేరమ్మ తల్లికి, పోతురాజుకు నైవేద్యం చెల్లించి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి బంగారు ముక్కుపుడకను సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. పూజారి దుబ్బాకుల నరేష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించి తీర్ధప్రసాదాలు అందజేశ్వారు. ముండ్లమూరు, వేంపాడు, చంద్రగిరి గ్రామాల నుండి భక్తులు పోలేరమ్మ తల్లిని, పోతురాజును దర్శించుకొని పూజలు చేశారు.

## హలో మాల..ఛలో ఒంగోలు

**ఒంగోలు టౌన్, మార్చి 2, ప్రభాతవార్త**

మాల మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 16న నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ కళాప్రాంగణంలో మాలల సాంస్కృతిక కళా జాతర నిర్వహిస్తున్నట్లు దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు, మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండేల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో లక్ష మంది మాల కుటుంబాలు కళల మీద ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వ పథకాలు, పెన్షన్‌లు అందని పరిస్థితి వుందని, మాలల సాంస్కృతిక జీవనం ప్రపంచానికి చాటేలా కళా జాతర నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి, ఆత్మీయ అతిధిగా మాల కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్, విశిష్ట అతిధులుగా తెలంగాణ శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న, తెలంగాణ సాంస్కృతిక మండలి ఛైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ పాల్గొంటారని తెలిపారు. మాల విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు తరలివచ్చి కళా జాతర జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వేదమంత్రాలతో కోదండరామస్వామి ఆలయ నిర్మాణంకు భూమి పూజ

**సీఎస్‌పురం, మార్చి 2, ప్రభాతవార్త**



మండలంలోని డీజీపేటలో నూతనంగా నిర్మించనున్న శ్రీ కోదండరామస్వామి నూతన ఆలయానికి ఆదివారం అర్చకులు పంచాగ్నుల రామమ్మూర్తి శర్మ వేదమంత్రాలతో ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సంద్భంగా మొదట గణపతిపూజ, పుణ్యాహవచనం, గర్తరి పూజ నిర్వహించి అనంతరం భూమిపూజ శిలను ఉంచి పంచామృతం, నవధాన్యాలు వేసి భూమి పూజను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో అభిషేకం, గోపూజ

**సీఎస్‌పురం, మార్చి 2, ప్రభాతవార్త**





మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి అభిషేక కార్యక్రమం అర్చకులు వేద మంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి ఉత్సవ మూర్తికి అభిషేకం గావించారు. అదే విధంగా గోశాలలో గో పూజ నిర్వహించారు. అనంతరం మహానైవేద్యంతో ఆలయ ప్రదక్షిణగావించి స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మనేని చిన్న ఆదినారాయణ, ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకటరావు భక్తులు పాల్గొన్నారు.

## నూరుశాతం ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలల సత్తాచాటాలి

**సీఎస్‌పురం, మార్చి 2, ప్రభాతవార్త**



10వ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలల సత్తా చాటాలని హెచ్ఎం షేక్ ఖాదరున్నీ షాబేగం అన్నారు. మండల కేంద్రమైన సీఎస్‌పురం జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం పాఠశాల వార్షికోత్సవం, 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రానున్న 15 రోజుల్లో ఒక ప్రణాళిక ప్రకారం చదివి మెరుగైన ఫలితాలు, మార్కులు రాబట్టాలన్నారు. ఇప్పటికే విద్యార్థులను, ఉపాధ్యాయులు దత్తత తీసుకొని చదివిస్తున్నామని రానున్న రోజులు మరింత పకడ్బందీగా విద్యాబ్యాసం చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాములపాటి వెంకటనరసయ్య, బొబ్బూరి రమేష్, పఠాన్ ఖాజా, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**తాళ్లూరు, మార్చి 2, ప్రభాతవార్త**



మండలంలోని నాగంబొట్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మళ్లీ అదే పాఠశాలలో కలుసుకున్నారు. ఈ ఆత్మీయ కలయికకు అప్పటి విద్యార్థుల్లోని పసుపులేటి మణికంఠ, మోరబోయిన మణికంఠ, జే.దివ్య చొరువ తీసుకొని ముందుకు వచ్చి తమతో చదువుకున్న విద్యార్థులతో సంప్రదింపులు చేసి ఒకచోటకు తీసుకొచ్చారు. ఈ ఆత్మీయ కలయిక ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాలతో ఉత్సాహంగా సాగింది. 2014-2015లో పదో తరగతి చదివిన వీరంతా పాఠశాల్లో కలుసుకుని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. సుమారు 30 మంది పూర్వ విద్యార్థులు విచ్చేసి తమకు విద్యాబోధన చేసిన గురువులకు ఘనంగా స్వాగతం పలికారు. పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలు నెమరు వేసుకొని గురువులైన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు జీడీఎం ప్రసాద్, ఉపాధ్యాయులు నుసుం నాగిరెడ్డి, పి.ఆంజనేయులు, ప్రభుదాసు, గీత, అల్లా రాఖీ, కాశీం, ఆర్.కృష్ణ, బీఎస్ నాయుడు, పాదాభివందన చేసి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూ్వ విద్యార్థులు పి.మాలకొండయ్య, కే.శ్రీలత, కే.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవం

**తాళ్లూరు, మార్చి 2, ప్రభాతవార్త**



తాళ్లూరు మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా మారం సుమన్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహారించిన మువ్వల శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునితో పాటు సహాయకులుగా నేరెళ్ల కిషోర్ గుప్తా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సుమన్, కిషోర్ గుప్తా మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోట మర్రి ప్రసన్న కుమార్, సీహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**తాళ్లూరు, మార్చి 2, ప్రభాతవార్త**



మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడులో ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పి.విజయలక్ష్మి అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్.కామేశ్వరశర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో జి.వాసుబాబు, చైర్మన్ కొసనా గురుబ్రహ్మం, ఆర్‌ఏ కాటూరి ప్రసాద్, సిబ్బంది పర్యవేక్షించారు.

## మసూమా బేగంకు నివాళి

**తాళ్లూరు, మార్చి 2, ప్రభాతవార్త**



ప్రపంచ మహిళా దినోత్సవ వారోత్సవాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్(సమైక్యాంధ్రప్రదేశ్) మొట్ట మొదటి మహిళా మంత్రిగా పనిచేసి, దేశంలోనే మొట్టమొదటి ముస్లిం మహిళా మంత్రిగా పని చేసి, భారత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మసూమా బేగం వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ఆధ్వ్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. ఆదివారం మండలంలోని తూర్పు గంగవరంలో దర్శి రోడ్డులో మజీద్‌కు సమీపంలో పెట్రోల్ బంకు ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముస్లిం సోదరులందరికి రంజాన్ మాసం ఆరంభ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్(సమైక్యాంధ్రప్రదేశ్) మొట్టమొదటి మహిళా మంత్రిగా పని చేసి, భారతదేశంలోనే మొట్టమొదటి ముస్లిం మహిళామంత్రిగా పనిచేసి, భారత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మసూమా బేగం, తొలి మహిళా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ముఖ్యంగా ముస్లిం మైనార్టీ వర్గాల వారికి ఎనలేని సేవలందించారని ఈమె చేసి సేవలను కొనియాడారు. ఆమె 1952లో, 1957లో రెండు సార్లు శాసనసభ్యులుగా ఎన్నికై, ఒక సారి శాసనసభ ఫ్లోర్ లీడరుగాను, ఇంకో సారి మంత్రిగాను సేవలందించారని తెలిపారు. ఆమె ప్రముఖ సంఘ సేవకురాలు సరోజినీనాయుడు శిష్యురాలిగా ఉండి మంచి సంఘసేవకురాలిగా పేరు ప్రఖ్యాతలు గడించారని కపురం శ్రీనివాసరెడ్డి ఆమె సేవాతత్పరతను గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు సంధానీ, మీరావలి, సైదా, వలి, అశోక్, బాబు, చిన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ నెల ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

### - రాష్ట్ర మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, వైసీపీ నాయకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

**కనిగిరి, మార్చి 2, ప్రభాతవార్త**



ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా రాష్ట్ర మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, వైసీపీ నాయకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ పవిత్ర నెలలో ఉపవాస దీక్షలు పాటిస్తూ అల్లాహ్ అనుగ్రహాన్ని పొందేందుకు కృషి చేస్తారని అన్నారు. రంజాన్ మాసం క్రమశిక్షన, దాతృత్వం, ధార్మిక చింతనలకు పత్రీక అని అభిప్రాయపడ్డారు. ముస్లింలు ఈ నెలను అత్యంత పవిత్రంగా భావిస్తూ ప్రతి రోజు ఐదు సార్లు ప్రార్ధనలు నిర్వహిస్తారని, ఈ నెలలోనే అల్లాహ్ తన దూత ద్వారా ఖురాన్‌ను ప్రపంచానికి అందించారని తెలిపారు. మానవత్వం, పరస్పర ప్రేమ, సామాజిక సేవకు రంజాన్ మాసం గొప్ప సందేశం ఇస్తుందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు, కుటుంబ సభ్యులు ఆనందంగా ఐక్యంగా రంజాన్ మాసాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**కనిగిరి, మార్చి 2, ప్రభాతవార్త**



విద్యార్థి దశలోనే బాలికా, మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని న్యాయవాది మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సమీకృత బాలికల వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు జరిగే ప్రత్యేకమైన కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్షా, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు, మహిళలు, యువతలు, చిన్నారుల రక్షణకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలపై అవగాహన కల్పించారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా 0-18 సంవత్సరాల లోపు బాలికలందరూ చదువుకోవాలని పీసీపల్లి మండల విద్యాధికారి సంజీవ్ అన్నారు. లింగ వివక్షపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గృహహింస, వరకట్న వేదింపులు, లైంగిక దాడులు అక్రమ రవాణా, పని ప్రదేశాల్లో లైంగిక వేదింపులు, బాల్య వివాహాలు నిషేధం అలాగే మహిళా హెల్ప్ లైన్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబరు 1930, పోలీసు 100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఒన్ నేషన ఒన్ నెంబర్ 112, హెల్ప్ లైన్ నెంబర్ల గురించి వివరించారు. అనంతరం



బాలికల ఆత్మ రక్షణ కొరకు కరాటే మాస్టర్ రాజేష్, సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీసీపల్లి మండల విద్యాధికారి సంజీవ్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ మంద్రు రమేష్‌బాబు, బాలికలు పాల్గొన్నారు.

## హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, మార్చి 2, ప్రభాతవార్త**



ఒంగోలులో శ్రీనివాస ఈఎన్‌టీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ. వారితో పాటు ఒంగోలు నగర మేయర్ గంగాడ



సుజాత, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్‌మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, మార్చి 2, ప్రభాతవార్త**



నరసరావుపేటలోని మెగా కన్వెన్షన్ నందు కనపర్తి వెంకట సుబ్రహ్మణ్యం ప్రసాద్- స్వప్న కుమార్తె వివాహ మహోత్సవంలో దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. నూతన వధూవరులు రవిచంద్ర, మౌనికలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట డాక్టర్ శ్రీరామినేని హిందూజ ఉన్నారు.

## హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న శిద్దా సుధీర్

**దర్శి, మార్చి 2, ప్రభాతవార్త**



ఒంగోలు 60 అడుగుల రోడ్డులోని శ్రీనివాస ఈఎన్‌టీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో



యువపారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్‌కుమార్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి దేవుని ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపాలిటీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవతా సంస్థకు శాంతి రథం కోసం వాహనాన్ని బహుకరించిన దేవతి బ్రదర్స్

**దర్శి, మార్చి 2, ప్రభాతవార్త**



దర్శి మానవత స్వచ్ఛంద సంస్థకు దేవతి వెంకట సుబ్బయ్య కుమారులు దేవతి ప్రసాద్ భాస్కర్ మహానంది రామారావులు రూ.6.50లక్షల విలువైన వాహనాన్ని ఆదివారం సంస్థకు అప్పగించారు. స్థానిక హెచ్‌పీ దేవతి పెట్రోల్ బంకు దగ్గర స్వచ్ఛంద సంస్థ కార్యవర్గకులకు అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.యలమందరెడ్డి మాట్లాడుతూ మానవతా సంస్థకు దేవతి బ్రదర్స్ ఇవ్వడం అభినందనీయమని అన్నారు .ఈ సందర్భంగా శాంతి రథాన్ని త్వరలోనే నిర్మాణం చేసిఇస్తామన్నారు. ఈ సంద్బంగా రామావేలూరులో శాంతి రథం తయ్యారై వస్తుందని ఆయన తెలిపారు. తక్కువ కాలంలో ఫ్రీజర్ బాక్సులు, శాంతి రథాన్ని దర్శి మానవత సంస్థ వారు సమకూర్చడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను గురించి సంస్థ అధ్యక్షుడు వెంకటరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్ పలు కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, కోశాధికారి గొర్రెపాటి వేణు, వివిధ విభాగాల డైరక్టర్లు ఖాదర్ మస్తాన్ రాఘవులు, వాసుదేవరెడ్డి, సుబ్బారావు, సుశీలమ్మ, వెంకటరావు, తిరుపతిరెడ్డి, బ్రహ్మారెడ్డి, రోశరావులు పాల్గొన్నారు.

